COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,
**తేది : 8 డిసెంబర్, 2020.**

**నెల్లూరు జిల్లా రైతులు, వరద బాధితులను ఆదుకోండి**
**తక్షణమే ధాన్యం బకాయిలు చెల్లించాలి**

నివార్ తుపాన్‌తో తీవ్రంగా నష్టపోయిన శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా రైతులను, వరద బాధితులను తక్షణమే ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

నెల్లూరు జిల్లాలో మూడు లక్షల ఎకరాలు వరి సాగుచేయగా సుమారు 76 లక్షల క్వింటాళ్ళ ధాన్యం దిగుబడి వచ్చింది. ప్రభుత్వం గిట్టుబాటు ధర క్వింటాల్ రూ.1823 ప్రకటించినా, ప్రభుత్వం సకాలంలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయని కారణంగా దళారులు, మిల్లర్లు, రంగ ప్రవేశంచేసి రైతులను నిలువునా దోపిడీ చేశారు. పుట్టికి (8.5 క్వింటాళ్ళు) సుమారు ఐదువేల రూపాయలు రైతులు నష్టపోయారు. ఫలితంగా జిల్లా వ్యాపితంగా సుమారు రూ.500 కోట్లు రైతుల శ్రమను దళారులు, మిల్లర్లు కాజేశారు.

జిల్లాలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సుమారు మూడు లక్షల టన్నులు ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసింది. ప్రభుత్వం రైతులకు ఇప్పటి వరకు కేవలం రూ.350 కోట్లు మాత్రమే చెల్లించింది. ఇంకా 175 కోట్లు బకాయి ఉంది. ముఖ్యమంత్రి 48 గంటల్లోనే రైతుల అకౌంట్‌లో నగదు పడుతుందని చెప్పినా నెల్లూరు జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసి రెండు నెలలు గడుస్తున్నా రైతులకు నగుదు చెల్లించకపోవడం అన్యాయం. తక్షణమే జిల్లాలో రైతులకు చెల్లించాల్సిన రూ. 175 కోట్లను చెల్లించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

20 రోజుల నుంచి నెల్లూరు జిల్లాలో భారీవర్షాలు, వరదలు అటు ప్రజలను, ఇటు రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరిచాయి. నివార్ తుపాన్, ఇప్పుడు బురేవి తుపాన్ ప్రభావంతో సుమారు లక్ష ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్లు అధికారులు చెబుతున్నారు. పెన్నా పరివాహక ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వరదల్లో ప్రజలు నష్టపోయిన వారికి ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయమూ అందలేదు. ప్రభుత్వం ఇప్పటికే రైతుల ధాన్యం కొనుగోలు చేసిన బకాయిలు చెల్లించలేదు. ఇప్పుడు నారుమళ్ళు దెబ్బతినడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. పంట నష్టంపై ఈనెల 15 వరకు సర్వే నిర్వహించి, డిసెంబర్ 31న సాయం చేస్తామని చెప్పడం హాస్యాస్పదం. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తక్షణ సాయం అందించి ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలి. సుమారు 4000 చేనేత కుటుంబాలకు చెందిన మగ్గాల గుంటల్లోకి వర్షపు నీరు చేరి, 25 రోజులుగా ఉపాధిలేక చేనేత కుటుంబాలు కష్టాల్లో ఉన్నాయి. వీరికి ఎప్పుడో 30 రోజుల తర్వాత సాయం చేస్తామనడం సరికాదు. ప్రభుత్వం వెంటనే వీరిని ఆదుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి